క్లుప్తంగా

పరామర్శ



హరి కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని తెప్పలవలస పంచాయతీ సీతారాంపురం గ్రామానికి చెందిన దన్నాన హరి మామయ్య ఆబోతుల రామారావు అనారోగ్యంతో మృతి చెందారు. ఆ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే గొర్లె కిరణ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాయపురెడ్డి భుజంగరావు, నాయకులు కొయ్యి సోములరెడ్డి, ఆబోతుల సత్యంనాయుడు పాల్గొన్నారు.

ధర్మానను కలిసిన శాసన మండలి చైర్మన్



మోషేన్‌రాజును సన్మానిస్తున్న ధర్మాన ప్రసాదరావు

శ్రీకాకుళం రూరల్: శాసన మండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మంగళవారం మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావును పెదపాడులోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను ధర్మాన సత్కరించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు అంబటి శ్రీనువాసరావు, గొండు కృష్ణమూర్తి, గొండు రఘురామ్, గొండు కృష్ణ, మూకళ్ల తాతబాబు, పీస గోపి, ఎచ్చెర్ల శ్రీధర్, ముంజేటి కృష్ణమూర్తి, యాళ్ల నారాయణ, పొన్నాడ రుషి తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం



లక్ష్మణరావు కుటుంబానికి సాయం అందిస్తున్న సాయికుమార్ మిత్రబృందం

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని కంపోస్టు కాలనీకి చెందిన గేదెల లక్ష్మణరావు షుగర్ వ్యాధి బారిన పడి రెండు కాళ్లు తీసివేయడంతో జీవనోపాధి లేక కుటుంబ పరిస్థితి దీనావస్థలో పడింది. విషయం తెలుసుకున్న పెద్దపాడుకు చెందిన పళ్ల సూరి మనవడు బొట్టా సాయికుమార్ మంగళవారం రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులను, బియ్యం, కూరగాయలు, నగదు అందించారు. కార్యక్రమంలో జి.పవన్‌కుమార్, ఉర్లాం శివతేజ, మదర్స్ లవ్ ఫౌండేషన్ సుప్రజ, సిక్కోలు స్వచ్ఛంద సంస్థ సభ్యులు గిరజాల మహాలక్ష్మీ, అల్లాడ నవీన్, పాడుగు చరణ్, ఎమర్జెన్సీ బ్లడ్ సర్వీస్ ప్రతినిధి నంది ఉమాశంకర్ పాల్గొన్నారు.

అరసవల్లి ప్రాంత అభివృద్ధికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గొండు శంకర్, కమిషనర్

శ్రీకాకుళం (పీఎన్ కాలనీ)/అరసవల్లి: అరసవల్లి ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసుతో కలిసి మంగళవారం ఖాజీపేట, అరసవల్లి ఎస్సీ వీధి, కొయ్యాన కన్నయ్యకాలనీ, ఆదిత్యనగర్, బొంపాడ వీధి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా రోడ్లు, డ్రైనేజీలు, ట్రాఫిక్ సమస్యలను స్థానికులు విన్నవించారు. కార్యక్రమంలో ఎయిమ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తైక్వాండో శ్రీను, టీడీపీ నాయకులు ఉంగటి వెంకటరమణ, రాయిపిల్లి అర్జున్, తెలుగు నాగరత్నం, తెలుగు తాతబాబు, తెలుగు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

'మొక్క'వోని దీక్ష



పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని హరిత సమగ్ర గ్రామీణాభివృద్ధి సంస్థ వ్యవస్థాపకుడు ఆర్.హరిబాబు అన్నారు. సంస్థ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా కంబాలపేటలోని ఎండల మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణం, పైడిభీమవరం షిర్డీసాయి మందిర ప్రాంగణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో హరిత సొసైటీ కార్యదర్శి పి.తవిటినాయుడు, సభ్యులు జి.అప్పలనాయుడు, రావాడ కృష్ణ పాల్గొన్నారు.

- రణస్థలం

వరుస విధానమే రక్ష



వరినాట్లు వేసేటప్పుడు రైతులు వరుస విధానం (లైన్ షోయింగ్) పద్ధతి అవలంబిస్తే చీడపీడల నుంచి రక్షణ పొందవచ్చని ప్రకృతి వ్యవసాయ ప్రాజెక్టు రిసోర్సుపర్సన్ ఎస్.సన్యాసిరావు అన్నారు. వరుస విధానంలో వరినాట్లు వేసే విధానంపై ఎచ్చెర్లలో రైతులకు మంగళవారం ప్రకృతి వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పించారు. దోమపోటు, ఇతర తెగుళ్ల నుంచి రక్షణ లభిస్తుందని, సూర్యరష్మి భూమికి తాకుతుందని చెప్పారు.

- ఎచ్చెర్ల క్యాంపస్

ఆదిలక్ష్మిగా విజయదుర్గ



శ్రీకాకుళం నగరంలోని నానుబాలవీధిలో విజయదుర్గా అమ్మవారు శ్రావణ మంగళవారం సందర్భంగా ఆదిలక్ష్మిగా భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు ఆరవెల్లి సూర్యనారాయణశర్మ ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి వివిధ రకాల పూలతో పూజలు చేశారు. చక్రార్చనలు, కుంకుమార్చనలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

- శ్రీకాకుళం కల్చరల్

కీలక పోస్టులు ఖాళీ

- శ్రీకాకుళం నగర పాలక సంస్థలో భర్తీ కాని పోస్టులు
- కొరవడిన పర్యవేక్షణ



శ్రీకాకుళం నగర పాలక సంస్థ కార్యాలయం

శ్రీకాకుళం :

జిల్లా కేంద్రంలోని శ్రీకాకుళం నగర పాలక సంస్థలో కీలక పోస్టులు భర్తీకి నోచుకోవడం లేదు. ఏళ్ల తరబడి పోస్టులు ఖాళీగా ఉండడంతో పర్యవేక్షణ కొరవడుతోంది. కమిషనర్‌గా పనిచేసిన ఐఏఎస్ అధికారి అన్సారియా గత నెలలో బదిలీ కాగా, ఆ పోస్టులో ఇన్‌చార్జి కమిషనర్‌గా ఓబులేసును నియమించారు. అసిస్టెంట్ కమిషనర్, మేనేజర్ వంటి పోస్టులు సైతం ఖాళీగా ఉన్నాయి. ఆదాయాన్ని పర్యవేక్షించాల్సిన రెవెన్యూ అధికారి, డీపీవో పోస్టులదీ ఇదే పరిస్థితి. టౌన్ ప్లానింగ్ విభాగంలో సూపర్‌వైజర్లు రెండు, బిల్డింగ్ ఓవర్‌సీర్ పోస్టులు మూడు ఖాళీగా ఉన్నాయి. స్వచ్ఛభారత్, నగర పాలక సంస్థలో పారిశుద్ధ్యాన్ని పర్యవేక్షించాల్సిన శానిటరీ ఇన్‌స్పెక్టర్ పోస్టులు నాలుగు, హెల్త్ అసిస్టెంట్ పోస్టులు సైతం భర్తీకాకుండా ఉండిపోయాయి. 12 మంది మేస్త్రీలకు గాను ఆరుగురు, పబ్లిక్ హెల్త్ వర్కర్లు 187 మంది గాను 73 మంది మాత్రమే పనిచేస్తున్నారు. జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మూడు ఖాళీగానే ఉన్నాయి. ప్రజలకు సౌకర్యాలు కల్పించే లైటింగ్, తాగునీరు, సాధారణ అభివృద్ధి పనులు పర్యవేక్షించాల్సిన అసిస్టెంట్ ఇంజనీర్ పోస్టులు ఆరుగురికి గాను ఇద్దరు మాత్రమే పనిచేస్తుండగా, మిగిలిన నాలుగు పోస్టులు ఎప్పుడు భర్తీ అవుతాయో తెలియని పరిస్థితి. ఇలా కీలక పోస్టులన్నీ ఖాళీగా ఉండిపోవడంతో నగర ప్రజలకు సరైన సౌకర్యాలు అందకపోగా మున్సిపాలిటీ పరంగా పర్యవేక్షణ కొరవడుతోంది. ఇదిలా ఉండగా, నగర పాలక సంస్థకు సొంత వాహనాలు రెండు మూడు మాత్రమే ఉండగా డ్రైవర్లు మాత్రం 31 మంది విధుల్లో ఉండడం గమనార్హం. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఖాళీ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని పలువురు కోరుతున్నారు.

త్వరలోనే పోస్టులు భర్తీ

నగర పాలక సంస్థలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ త్వరలోనే భర్తీ అవుతాయి. నగర పాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్, కలెక్టర్, ఎమ్మెల్యే ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఖాళీల వివరాలు తెలుసుకున్నారు. వాటిని త్వరలోనే భర్తీ చేసేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

– ఓబులేసు, ఇన్‌చార్జి కమిషనర్

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



శ్రీకాకుళం అర్బన్: మాట్లాడుతున్న సీడీపీఓ శోభారాణి

శ్రీకాకుళం అర్బన్: బిడ్డ ఆరోగ్యానికి తల్లిపాలు శ్రేయస్కరమని వైద్యులు, లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షుడు డాక్టర్ బొడ్డేపల్లి సురేష్ అన్నారు. నగరంలోని సింధూర హాస్పిటల్ ఆవరణలో లయన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు శిశువు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని, తల్లికి రొమ్ము క్యాన్సర్ లాంటివి రావని చెప్పారు. కార్యక్రమంలో చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కుర్మాన వినోద్‌కుమార్, లయన్స్ క్లబ్ కార్యదర్శి, సింధూర హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ మాలతి, క్లబ్ జోన్ చైర్మన్ పొన్నాడ రవికుమార్, క్లబ్ మెంటార్ నటుకుల మోహన్, డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ బాడాన దేవభూషణరావు, కోశాధికారి జోగి భారతి, డాక్టర్ మొదలవలస మురళీకృష్ణ, సభ్యులు టిక్కం రామ్‌గోపాల్, కామేష్, పాడుగు చరణ్, ఉర్లాం శివతేజ, లయన్స్ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ సునీల్, సిబ్బంది దుర్గ పాల్గొన్నారు.

శ్రీకాకుళం అర్బన్: తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని ఐసీడీఎస్ శ్రీకాకుళం అర్బన్ ప్రాజెక్టు సీడీపీవో పి.శోభారాణి అన్నారు. జెమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం, ఐసీడీఎస్ గూనపాలెం సంయుక్తంగా శ్రీకాకుళంలోని 33, 34 డివిజన్ గూనపాలెం అంగన్‌వాడీ సెక్టార్ పరిధిలో ఎల్‌బీఎస్ కాలనీ పార్కులో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో జెమ్స్ కమ్యూనిటీ మెడిసిన్ విభాగం హెచ్‌ఓడీ సప్తర్షి బోస్, డివిజన్ ఇన్‌చార్జి కొర్ను ప్రతాప్, డి.హరి, పి.రాజు, చిట్టిబాబు, జయమ్మ, విజయ, గూనపాలెం సెక్టార్ సూపర్‌వైజర్ బి.యోగీశ్వరి, యు.హెచ్.టి.సి ఇన్‌చార్జి వర్ష, డాక్టర్ బి.రాందాస్ నాయక్, ఉమెన్ ప్రొటెక్షన్ షబానా బేగం, కాకివీధి సచివాలయం, జాహిద్



శ్రీకాకుళం అర్బన్: వారోత్సవాల్లో మాట్లాడుతున్న డాక్టర్ బొడ్డేపల్లి సురేష్

పర్వీన్ గూనపాలెం సచివాలయం సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్స్ రత్నలక్ష్మి, కళ్యాణి, ఇందుమతి, హెచ్.విజయలక్ష్మి, పద్మ, మేరీ, ఆశ కార్యకర్త అమ్మాజమ్మ, జెమ్స్ నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎచ్చెర్ల క్యాంపస్: తల్లిపాలతో బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం సమకూరుతుందని ఎచ్చెర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎం.ఉషశ్రీ అన్నారు. అల్లినగరంలో తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా మంగళవారం తల్లిపాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

జి.సిగడాం: తల్లిపాలతో పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని ఎచ్చెర్ల ఐసీడీఎస్ సీడీపీఓ డోల పాపినాయుడు అన్నారు. మంగళవారం ఎందువ అంగన్‌వాడీ కేంద్రంలతో తల్లి పాల వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అల్లు జోగినాయుడు, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వాన ప్రమీల, సూపర్‌వైజర్ తమ్మినేని లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ఏర్నేన జ్యోతిశ్రీనివాస్, అంగన్వాడీ కార్యకర్తలు రుద్రవేణి తదితరులు పాల్గొన్నారు.

ఎచ్చెర్ల: లావేరు మండలం మురపాకలో తల్లిపాల వారోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుస్మిత, ఏఎన్‌ఎంలు, అంగన్వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



జి.సిగడాం: ఎందువలో పౌష్టికాహారం అందిస్తున్న సీడీపీఓ పాపినాయుడు



ఎచ్చెర్ల: మురపాకలో తల్లిపాల వారోత్సవాలు

ఆధ్యాత్మికత అలవరుచుకోవాలి



ప్రచారం నిర్వహిస్తున్న సభ్యులు

జి.సిగడాం: మండలంలోని నాగులవలస, సీతంపేట, కొత్తపెంట గ్రామాల్లో మంగళవారం త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ప్రతినిధులు హిందూ ధర్మంపై ప్రచారం నిర్వహించారు. ఆధ్యాత్మిక గ్రంథాల ఆవశ్యకతను వివరించారు. బొద్దాం త్రైతసిద్ధాంత ప్రబోధ సేవా సమితి జ్ఞానవేదిక కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గణేష్, సరస్వతి, లక్ష్మి, రాజు పాల్గొన్నారు.

ఆంధ్రా అండర్-16 ప్రాబబుల్స్ జట్టులో మనోళ్లు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అండర్–16 బాలుర స్టేట్ ప్రాబబుల్స్ జట్టులో శ్రీకాకుళం జిల్లా క్రీడాకారులకు చోటు లభించింది. రికార్డుస్థాయిలో ఐదుగురు క్రీడాకారులు ఎంపికయ్యారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం ఆంధ్రా ప్రాబబుల్స్ జాబితాను ఏసీఏ ప్రకటించింది. ప్రాబబుల్స్ జట్టుకు ఎంపికైనవారిలో చంచల రోహిత్, కోరాడ హేమచంద్ర, దుప్పల నీహార్, వాన సాయివెంకట ప్రణీత్, కె.చరిత్‌కుమార్ ఉన్నారు. వీరంతా ఇటీవల జరిగిన ఏసీఏ అండర్–16 బాలుర అంతర్ జోనల్ క్రికెట్ టోర్నీల్లో రాణించడంతో అవకాశం లభించింది. జిల్లా నుంచి రికార్డుస్థాయిలో ఐదుగురికి ప్రాబబుల్స్ జట్టులో అవకాశం లభించడంపై జిల్లా క్రికెట్ సంఘ అధ్యక్షుడు పీఎల్ఎన్ శాస్త్రి, కార్యదర్శి హసన్‌రాజ షేక్, మెంటార్ ఇలియాస్ మహ్మద్, కోశాధికారి మదీనా శైలానీ, డాక్టర్ ఎస్.రవికుమార్, కోచ్‌లు, తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

ఏపీసీ బాధ్యతల నుంచి జయప్రకాష్ నిష్క్రమణ



డాక్టర్ రోణంకి జయప్రకాష్

శ్రీకాకుళం న్యూకాలనీ: సమగ్రశిక్ష పథకం జిల్లా అదనపు ప్రాజెక్టు కోఆర్డినేటర్ (ఏపీసీ)గా తన మూడేళ్ల పదవీకాలం ముగియడంతో డాక్టర్ రోణంకి జయప్రకాష్ మంగళవారం ఆ విధుల నుంచి నిష్క్రమించారు. దీంతో తాత్కాలిక ఏపీసీగా డీఈఓ డాక్టర్ ఎస్.తిరుమల చైతన్యను ప్రభుత్వం నియమించింది. మరికొద్ది రోజుల్లో ఏపీసీగా పూర్తిస్థాయిలో కొత్త వ్యక్తిని నియమించే అవకాశం ఉన్నట్టు తెలిసింది. ఇదిలా ఉండగా సమగ్రశిక్ష ప్రాజెక్ట్ జిల్లా అధికారిగా తన మూడేళ్ల పదవీకాలం ఎంతో సంతృప్తినిచ్చిందని డాక్టర్ జయప్రకాష్ సంతోషం వ్యక్తంచేశారు. తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఆయన తన మాతృశాఖ కాలేజియేట్ ఎడ్యుకేషన్‌లో డిగ్రీ కళాశాల లెక్చరర్‌గా పనిచేయనున్నారు.

రెండు మండలాల హద్దులు గుర్తింపు



ఎచ్చెర్ల, రణస్థలం మండలాల హద్దుల్లో సర్వే చేస్తున్న సర్వేయర్లు

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం బుడగుట్లపాలెంలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణంలో ఉంది. ఈ గ్రామం రణస్థలం మండలం హద్దుగా ఉంది. దీంతో తమ మండలంలోనే హద్దులు నిర్ణయించి ఫిషింగ్ హార్బర్ పనులు కొనసాగించాలంటూ రణస్థలం మండలం కొమ్మవారిపేట గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఫిషింగ్ హార్బర్ పనులు కొంత కాలం నిలిచిపోయాయి. ఈ నెల 3న కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పనులు పరిశీలించారు. హద్దులు నిర్ణయించాలని రెవెన్యూ, సర్వే విభాగాలను ఆదేశించారు. ఈ మేరకు సోమ, మంగళవారాల్లో ఎచ్చెర్ల, రణస్థలం తహశీల్దార్లు ఎ.సింహాచలం, ఎన్.ప్రసాదరావు ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఉన్నతాధికారులకు నివేదిక అందజేయనున్నారు. ఎచ్చెర్ల మండలం బుడగుట్లపాలెం పరిధిలో 505 /18 సర్వే నంబర్ పరిధిలో హార్బర్‌కు స్థలం కేటాయించారు.

సభ్యత్వాల నమోదు

ఎచ్చెర్ల: ఎచ్చెర్ల నియోజకవర్గంలో నాలుగో విడత జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా పది వేలకు పైగా క్రియాశీల సభ్యత్వాలు నమోదు చేసినట్లు పార్టీ ఇన్‌చార్జి విశ్వక్‌సేన్ తెలిపారు. లావేరు గ్రామంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సభ్యత్వ నమోదులో పాల్గొన్న మహిళలకు, జనసైనికులకు అభినందనలు తెలిపారు.

చురుగ్గా తాగునీటి పైపులైన్ పనులు



పైపులైన్ పనులు నిర్వహిస్తున్న దృశ్యం

జి.సిగడాం: మండలంలోని మెట్టవలసలో డయేరియా ప్రబలిన నేపథ్యంలో తాగునీటి సరఫరాపై ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు దృష్టిపెట్టారు. ప్రస్తుతమున్న బోర్ల ద్వారా ఉప్పు నీరు వస్తుండటంతో ప్రత్యేక నిధులతో పైపులైన్ వేసి దూర ప్రాంతాల నుంచి తాగునీరు వచ్చేలా ఏర్పాట్లు చేస్తున్నారు. స్థానిక నాయకులు కామొజుల సీతారాం, బెవర జగన్నాథం నేతృత్వంలో పనులు శరవేగంగా సాగుతున్నాయి.

విజయగణపతికి అభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

శ్రీకాకుళం కల్చరల్: నగరంలోని పాలకొండ రోడ్డులో ఉన్న విజయగణపతికి శ్రావణ మంగళవారం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు పెంట శ్రీధర్‌శర్మ, సూర్యనగేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామికి పాలతో అభిషేకాలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు.

9న అప్రెంటిస్ మేళా

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐలో ఈ నెల 9వ తేదీన అప్రెంటిస్ మేళా నిర్వహించనున్నట్లు ఎచ్చెర్ల ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్‌రావు తెలిపారు. ఐటీఐలో మంగళవారం వివరాలు తెలియజేశారు. పైడిభీమవరానికి చెందిన అరబిందో పరిశ్రమ ఈ అప్రెంటీస్ మేళా నిర్వహిస్తోందని తెలిపారు. ఎలక్ట్రికల్, ఫిట్టర్ ట్రేడుల్లో ఐటీఐ పూర్తి చేసిన వారు అర్హులని చెప్పారు. హాజరయ్యే విద్యార్థులు ఎస్ఎస్‌సీ, ఐటీఐ ధ్రువీకరణ పత్రాలు, ఆధార్ కార్డు జిరాక్స్, రెండు జతల బయోడేటా దరఖాస్తులతో హాజుకావాలని అన్నారు. ఉదయం 9 గంటలు నుంచి రిజిస్ట్రేషన్ ప్రారంభించనున్నట్లు చెప్పారు.

వైద్య సిబ్బంది ఔదార్యం

ఆమదాలవలస: మండలంలోని అక్కులపేట పీహెచ్‌సీ పరిధిలో గల బూర్జ మండలం ఉప్పినవలస సబ్ సెంటర్‌లో ఆశ వర్కర్‌గా పనిచేస్తూ ఇటీవల ఉద్యోగ విరమణ పొందిన వై.నీలవేణిని వైద్య సిబ్బంది అంతా కలిసి మంగళవారం సత్కరించారు. రూ.25 వేలను సేకరించి ఆ మొత్తాన్ని పీహెచ్‌సీ వైద్యులు బి.వసంత, మీనాకుమారి చేతులు మీదుగా అందజేశారు. గత 17 ఏళ్లుగా విధులు నిర్వహించిన నీలవేణికి ప్రభుత్వం నుంచి ఎటువంటి పెన్షన్, ఇతర సాకర్యాలు అందవని సిబ్బంది ఆలోచన చేశారు. ఆమె కుటుంబ ఖర్చులకు ఈ మొత్తం కొద్దిరోజులు చేదోడుగా ఉంటుందని అందించనట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.